# క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

◆ నూతన ఉపాధ్యాయులకు కలెక్టర్ విజయేంద్రబోయి సూచన


◆ కలెక్టరేట్‌లో డీఎస్సీ 2024 పోస్టింగ్ అందజేత

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు15 ప్రభాతవార్త:** డీఎస్సీ 2024 ఉపాధ్యాయ నియామకంలో ఎంపికైన ఉపాధ్యాయులు క్రమశిక్షణ, చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో పోస్టింగ్‌లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ 2024 ఉపాధ్యాయ నియామకాల్లో మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి పోస్టింగ్ అందిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. దేశ భవిష్యత్ ఉపాధ్యాయులపైనే ఉందని, విద్యార్థులకు మంచి బోధనతో విద్యాబోధన అందించాలని కోరారు. కోరుకున్న చోట పోస్టింగ్ వచ్చినా, రాకపోయినా విధులు క్రమ శిక్షణతో నిర్వహించాలని, భవిష్యత్‌లో బదిలీలలో మళ్లీ అవకాశం వస్తుందని తెలిపారు.



నూతన ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఆర్డర్ అందజేస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

జిల్లా కలెక్టర్ చైర్మన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జడ్పీ సీఈఓ డిఈ వెంకటరెడ్డి, ఈఓ రవిందర్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# ఉపాధ్యాయులు బాధ్యతగా పని చేయాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



నూతన ఉపాధాయయులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల అక్టోబర్ 15 ప్రభాతవార్త:** గద్వాల జిల్లాలో కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకమైన స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు బాధ్యతాయుతంగా పనిచేయలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయుల కేటాయింపు ప్రక్రియను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా ఎంపికైనా ఉపాధ్యాయులకు ప్రాధాన్యత అక్రమంగా అవసరమైన పాఠశాలలకు కేటాయించడం జరుగుతుందన్నారు. మెరిట్ ఆధారంగా ఆన్ లైన్ పద్ధతిలో పూర్తి పారదర్శకతతో కేటాయింపులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఇప్పటికే నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయ అభ్యర్థులు కేటాయించిన పాఠశాలలో బుధవారం విధులకు ఖచ్చితంగా హాజరు కావాలన్నారు. కేటాయింపులు అనంతరం ఎలాంటి సపారసులకు తావు లేదని, ఉపాధ్యాయులంతరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, రాబోయే పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి జిల్లాను మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగారావు, జెజెడ్పి సిఈఓ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడానికి బ్యాంకులు సత్వర చర్యలు తీసుకోవాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



బ్యాంక్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 15 ప్రభాతవార్త :** స్వయం ఉపాధి కొరకు ఎస్సి, ఎస్టి,మైనారిటీ శాఖల ద్వారా 2018-19 లో మంజూరు అయిన సబ్సిడీ రుణాలు వారం రోజుల్లో గ్రౌండింగ్ అయ్యే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంక్షేమ శాఖల అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తో ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాల పైసమీక్ష నిర్వహించారు. ఒక్కో శాఖ ద్వారా సంవత్సరం వారీగా స్వయం ఉపాధికి మంజూరు అయిన రుణాలు, గ్రౌండింగ్ అయిన వివరాలు, ఇంకా మిగిలిపోయిన వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడానికి ఎస్సి,ఎస్టి, మైనారిటీ శాఖల ద్వారా 80 శాతం సబ్సిడితో రుణాలు మంజూరు చేసి సబ్సిడి రూపాయలు అడ్వాన్సుగా బ్యాంకులో జమ చేసినప్పటికి కేవలం 20శాతం రుణం ఇవ్వడానికి ఇంత ఆలస్యం ఎందుకని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ప్రశ్నించారు. 2018-19 సంవత్సరం వారీగా, లబ్ధిదారుని వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు లిచత పూర్వకంగా ఇవ్వాలని సంక్షేమ శాఖల అధికారులను ,లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు.లబ్ధిదారుల జాబితా తీసుకొని గ్రామం వారీగా మండల అభివృద్ధి అధికారులు బాధ్యత తీసుకొని వారం పది రోజుల్లో అన్ని రకాల రుణాలు గ్రౌండింగ్ అయ్యే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్యూయల్ అకౌంట్ తెరవని లబ్ధారునికి వెంట ఉండి అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా గ్రామీణాభివృద్ధి శాఖ సిసి లకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, గ్రామీణాభివృద్ధి శాఖ, పి.డి ఉమాదేవి, జడ్పిసీఈఓ యాదయ్య, ఆర్డీఓ పద్మావతి,ఈ.డి ఎస్సి కార్పొరేషన్ మల్లికార్జున్,గిరిజన సంక్షేమ శాఖ అధికారి నుషిత, బి.సి సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి,లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ తదితరులు పాలొన్నారు.

# గాలికుంటు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలి

◆ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్,అక్టోబరు 15 ప్రభాతవార్త:** గాలికుంటు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని వీరన్నపేట మండల పశు వైద్యశాలలో జరిగిన గాలికుంటు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మహబూబ్‌నగర్ జిల్లా పశుసంపదతో సమృద్ధిగా ఉండే ప్రాంతమని, గతంలో ఈ జిల్లా పాలమూరుగా కీర్తిపొంది, పాలు, పెరుగు ఉత్పత్తులతో రాష్ట్రంలోనే మన జిల్లా ముందు ఉండేదని ఆయన గుర్తు చేశారు. మిగతా జిల్లాల కంటే అధిక శాతం మన జిల్లాలో పశువులు ఉన్నాయని, ఇంకా పాడి పరిశ్రమ అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ గాలికుంటు వ్యాధి గేదెలకు, గొర్రెలకు సంక్రమించే ప్రధాన వ్యాధి అని, ఈ వ్యాధి వలన రైతు భారీగా నష్టపోతున్నారని, అందుకే ప్రతి ఒక్క గేదెకు, గొర్రెలకు ఈటీకా వేయించాలని ఆయన సూచించారు. నూతనంగా ఒక కొత్తగా వచ్చిన టీకా ద్వారా 90% గేదెలు, మేకల ఉత్పత్తి కోసం అభివృద్ధి చేసిన టీకా అందరూ రైతులు తమ గేదెలకు, మేకలకు వేయించేవిధంగా అవేర్నెస్ తీసుకురావాలని, అలాగే ప్రతి గేదెకు ఇన్సూరెన్స్ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ షబ్బీర్‌అహ్మద్,మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్‌పెద్ద విజయ్‌కుమార్, గొర్రెల పెంపకందారులకు సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, కౌన్సిలర్లు అచ్చుగట్ల అంజయ్య, మోసిన్, పాషా, నాయకులు శ్రీనివాస్ యాదవ్, లీడర్ రఘు, అర్షద్, డా.మధుసూదన్, డా. మధు, డా. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



టీకా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ విజయేందిరబోయి

# నూతన ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి

● ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

● నూతన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ ప్రక్రియ పూర్తి

● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** డీఎస్సీ-2024 ద్వారా జిల్లాలో ఎంపికైన 210 మంది నూతన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానంలో వారికి పాఠశాలలను కేటాయింపుల ప్రక్రియ పూర్తైందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారులు సబ్జెక్టుల వారిగా కౌన్సిలింగ్ నిర్వహించి నూతన ఉపాధ్యాయ అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టి పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, డీఎస్సీ కమిటీ చైర్మన్ బదావత్ సంతోష తెలిపారు. కౌన్సిలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పరిశీలించి నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ఉత్తర్వులను కలెక్టర్ అందించారు. కౌన్సిలింగ్ ప్రక్రియను, పాఠశాలలు ఉపాధ్యాయ ఖాళీల వివరాలను డీఈఓ గోవిందరాజులు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలల విద్యార్థుల సంఖ్య,ఖాళీల వివరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల పోస్టుల భర్తీ కోసం ఇప్పటికే నాగర్‌కర్నూల్ జిల్లాలో ఖాళీగా ఉన్నస్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టుల ఆధారంగా అత్యంత పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ఉత్తర్వులనుఅందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 129 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులను జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రాథమిక పాఠశాలలకు, 13 మంది భాష పండితులు, 66 మంది వివిధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలకు, ఇద్దరు వ్యాయమ ఉపాధ్యాయులకు ఖాళీగా ఉన్న పాఠశాలలకు కేటాయింపుల ఉత్తర్వులను అందించారు.ఉత్తర్వులు అందుకున్న నూతన ఉపాధ్యాయులు బుధవారం నుంచి తమకు కేటాయించిన పాఠశాలలకు హాజరై రిపోర్టు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా కృషి చేయాల్సిన బాధ్యత వహించాలనిసూచించారు. ప్రభుత్వవిద్యలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందుంచేలా కార్యచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని నూతన ఉపాధ్యాయులను కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, డీఈఓ గోవిందరాజులు, నోడల్ అధికారి కుర్మయ్య, ఏసీ రాజశేఖర్‌రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సెక్టోరియల్అధికారులు వెంకటయ్య,షర్ఫుద్దిన్, నూరుద్దిన్, మురళీధర్‌రెడ్డి, శోభారాణి, డీఎస్ఓ రాజశేఖర్‌రావు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివప్రసాద్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ల శెట్టి, వెంకటయ్య, నరసింహులు, నూతన ఉపాధ్యాయులు ఉన్నారు.



నూతన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం



నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేస్తున్న కలెక్టర్

# మెడికల్ కళాశాల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

● నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్,అక్టోబరు 15 ప్రభాతవార్త:** మండలంలోని అప్పక్‌పల్లి వద్ద నిర్మించిన నూతన మెడికల్ కళాశాల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం మెడికల్ కళాశాల మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 32 ఎకరాల స్థలలో నిర్మించిన మెడికల్ కళాశాల చుట్టు ప్రహరీ నిర్మించాలని, ఇంటర్నల్ రోడ్లు, ప్రధాన రహదారి నుంచి కళాశాల వరకు రోడ్డును వేయాలని టిజిఎంఐ డిసి అధికారులకు సూచించారు. ఇటీవలే జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాలను పరిశీలించిన టిజిఎమ్ఐ డిసి చీఫ్ ఇంజనీయర్ దేవేందర్‌కుమార్, మెడికల్ కళాశాల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎంసిహెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించిన విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. రాంకిషన్ జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ స్టేట్ హెల్త్ డైరెక్టర్ ఆదేశాలను పాటించాలని, ఆ మేరకు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎంసిహెచ్ విభాగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, పరికరాలను సమకూర్చాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంసిహెచ్‌కు ప్రధానంగా ఐసియు, క్యాజువాలిటీ, ఆక్సిజన్, నీటి వసతి, ఆపరేషన్ థియేటర్‌కు ప్రత్యేకంగా ఒక జనరేటర్, గైనకాలజిస్టులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు అవసరమని కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్‌కు వివరించారు. వీటితో పాటు సిటీస్కాన్ కూడా అవసరం ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు. కళాశాల ఆవరణలోనే నర్సింగ్ కాలేజీకి, ఎంసిహెచ్ విభాగానికి సరిపడా నీటి వసతి కోసం ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించాల్సిన అవసరం ఉంటుందని ప్రిన్సిపల్ కలెక్టర్‌ను కోరగా, మిషన్ భగీరథ పైప్‌లైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపానదలు సిద్ధం చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు. అలాగే కళాశాలలో విద్యుత్ సౌకర్యం, జనరేటర్, సిసి కెమెరాలను ఎక్కడెక్కడ అమర్చాలో పోలీస్, ట్రాన్స్‌కో, మిషన్ భగీరథ, అగ్నిమాపక శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి మూడు రోజులలోపు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆసుపత్రి మందుల సరఫరాకు సంబంధించి కేవలం వంద పడకల సామర్థ్యానికే అనుమతి ఉందని, ప్రస్తుత జిల్లా ఆసుపత్రి 390 పడకలతో ఏర్పాటుచేస్తే అందుకు సరిపడా మందుల సరఫరా ఇండెంట్ పంపాల్సి ఉంటుందని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మల్లికార్జున్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని కలెక్టర్ సూచించారు.వీటితో పాటు లాండ్రీ, పార్కింగ్, పోలీస్ అవుట్ పోస్టు, టాయిలెట్ కాంప్లెక్స్, పోలీస్ పెట్రోలింగ్ తదితర అంశాల గురించి కళాశాల ప్రిన్సిపల్ సమావేశంలో ప్రస్తావించారు.ఇక కళాశాలకు సంబంధించిన బస్సు రావడానికి సమయం పడుతుందని, అంతవరకు ఆర్టీసి బస్సు సౌకర్యం గురించి కళాశాల ప్రిన్సిపల్ ఆర్టీసి ఎండి లావణ్యతో చర్చించారు. చివరగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 26న బిఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్టు) శిఖర నిర్వహణ కోసం ఢిల్లీ నుండి ప్రత్యేక బృందం వస్తుందని, పేటలో ఏర్పాటు చేసే బిఎల్ఎస్‌కు ఆర్టీసి కండక్టర్లు, డ్రైవర్లు, పోలీస్ శాఖలో అత్యవసర సేవలు అందించే సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, సిబ్బందికి అవగాహన కల్పిస్తారని తెలిపారు. కళాశాల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి షెడ్యూల్ ఖరారు కాకముందే అవసరమైన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ట్రాన్స్‌కో ఎస్‌ఈ ప్రభాకర్, ఆర్అండ్‌బి డిఈ రాములు, సిఐ శివశంకర్, మెడికల్ కళాశాల వైద్య బృందం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

# న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత

విధుల పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

**కొత్తకోట అక్టోబర్ 15 ప్రభాతవార్త:** విధుల పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం కొత్తకోట పోలీస్‌స్టేషన్ లో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సందర్శించి స్టేషన్ లో రికార్డ్స్ ను,పరిసరాలను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెజ్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి,ఏఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏ విధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను కొత్తకోట ఉస్సై మంజునాథ్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఎస్పీని పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కొత్తకోట పట్టణంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలు నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్,పెట్రోల్ కార్ నిరంతరం 24(7) గస్తీ నిర్వహించినట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీంగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో ప్రజలకు

-మిగతా4లో..

# రోడ్డుపై గ్రామస్తుల నిరసన

**కృష్ణ,అక్టోబరు 15 ప్రభాతవార్త:** ఆర్టీసి బస్సు చేరని గ్రామాలు నేటికి కూడా అనేకంగా ఉన్నాయని ప్రతి గ్రామానికి బస్సు నడిపించాలనే ప్రభుత్వం లక్ష్యం నెరవేరడం లేదని తంగిడిగి గ్రామ స్థానికులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని తంగిడిగి గ్రామంలో రోడ్డుపై వాహనాలను నిరసన తెలిపారు. బస్సు నడపడంలో ఆర్టీసి అధికారులు ఆసక్తి కనబర్చడం లేదని తెలిపారు. కుసుమూర్తి, అయినపూర్, సుకూర్, లింగంపల్లి గ్రామాలకు కేంద్రంగా ఉన్న తంగిడిగి గ్రామం నుంచి ప్రజలు జిల్లా, మండల కేంద్రాలకు ఆసుపత్రుల పనుల కొరకు నిత్యం వందల మంది రాకపోకలు సాగిస్తుంటారు. విద్యార్థులు పై చదువుల కొరకు పట్టణానికి చేరుకోవడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనాకు ముందు బస్సు నడిచేదని తర్వాత కృష్ణ వరకే పరిమితం చేశారని అన్నారు. డయల్ యువర్ డిఎం ద్వారా బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించామనిఅయినా ప్రయోజనం లేదని అన్నారు .నిరసనలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్, బాబు, నాగప్ప, నర్సింగప్ప,అంజప్ప, బాలప్ప, మారుతి, మహ్మద్ ఉన్నారు.



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

● వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

● మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే

● బ్లాక్ స్పాట్ ప్రాంతాలను సందర్శించిన ఎస్పీ జానకి



బ్లాక్ స్పాట్ ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 15 ప్రభాతవార్త :** జిల్లాలోని ఎన్‌హెచ్ 44లో ఎక్కువగా ఆక్సిడెంట్స్ (బ్లాక్‌స్పాట్స్) జరిగే ప్రదేశాలను ఎస్పీ డి.జానకి పరిశీలించారు. జిల్లాలోని బాలానగర్ నుండి అడ్డాకుల వరకు ఉన్న నేషనల్ హైవే 44పై ఆక్సిడెంట్స్ ఎక్కువగా జరిగే ముఖ్యమైన బ్లాక్ స్పాట్స్‌ను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌ఏఐ) అధికారులు, పోలీసు అధికారులతో కలసి సందర్శించి పలు సూచనలు, సలహాలు అందించారు. నేషనల్ హైవే 44పై చాలా ఆక్సిడెంట్స్ జరిగిన ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదాల నివవారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ఎస్పీ పలు అంశాలపై సూచనలు జారీ చేశారు. స్పీడ్ కంట్రోల్ : గరిష్ట వేగ పరిమితిని అమలు చేయడం, అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను సిసిటివిల ద్వారా గుర్తించి జరిమానాలు విధించడం సిగ్నల్స్, హెచ్చరికలు : ప్రమాదకరమైన మలుపులు, అడ్డగోలులు, స్కూల్ జోన్, రోడ్డు పనులు జరుగుతున్న ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు, సిగ్నల్స్ ఏర్పాటు చేయడం, కన్‌స్ట్రక్షన్ క్వాలిటీ మెరుగుపరచడం, రోడ్డు క్వాలిటీని మెరుగుపరచడం, గుంతలను సమయానికి సరిచేయడం, సిట్‌బెల్ట్ హెల్మెట్ ఉపయోగం సీట్‌బెల్టు, హెల్మెట్ ధరించడం వంటి భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. దీనిని అమలు చేయడానికి సర్వైస్‌లైన్స్ ఇంకా పోలీస్ పర్యవేక్షణ పెంచడం,ప్రమాద నివారణ కార్యక్రమాలలో డ్రైవర్లకు అవగాహన సదస్సులు, ప్రమాదాల నివవారణపై శిక్షణ తరగతులు నిర్వహించడం, మెడికల్ ఫెసిలిటీలు : హైవేలపై అత్యవసర మెడికల్ సెంటర్లు ఏర్పాటు చేయడం, ప్రమాదాలు జరిగిన వెంటనే వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచడం, సిసిటివి, ట్రాఫిక్ మానిటరింగ్, కీలక ప్రాంతాల్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం, మద్యం సేవించి

-మిగతా4లో..

## మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం


ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ శశిధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శశిధర్ ను మంగళవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మున్సిపల్ కౌన్సిలర్లు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నిరంతరం కొనసాగించేందుకు కమిషనర్ తమకు సంపూర్ణ సహకారాలు అందించాలని రాజకీయాలకతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు తాము ఎల్లవేళలా ముందుంటామని ఆమె కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ శశిధర్ పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం అన్ని విధాలుగా సహకారాలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు చిన్నయ్య రామకృష్ణ మహేశ్వరి నాగలింగేశ్వర్ రెడ్డి అశ్విని కుమార్ పోషన్న బేగం తదితరులు పాల్గొన్నారు.

## విలీన సభను జయప్రదం చేయండి


ఆత్మకూరులో విలీన సభ గోడపత్రిక విడుదల చేస్తున్న నాయకులు

**ఆత్మకూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కార్మిక హక్కులను కాపాడుతూ అనేక పోరాటాలు నిర్వహిస్తున్న అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఈనెల 20వ తేదీన దేశంలోని 14 రాష్ట్రాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న టియుసిఐ లో విలీనం అవుతున్న సందర్భంగా విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం రోజు ఆత్మకూరు పట్టణంలో పాటుగా మండలంలోని జూరాల గుంటుపల్లి గ్రామాలలో కార్మికులతో సమావేశాలు నిర్వహించి విలీన సభ గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత 20 సంవత్సరాలుగాఉమ్మడి రాష్ట్రంలో కార్మికుల శ్రేయస్సు కోసం పోరాటాలునిర్వహించిన ఐఎఫ్‌టియుదేశవ్యాప్తంగా పోరాటాలను విస్తృతపరిచే కార్యక్రమంలో భాగంగా ఈనెల 20న టియుసిఐ కార్మిక సంఘంలో విలీనం అవుతుందని ఈ విష యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి విలీన సభకు సంపూర్ణ సహకారాలు అందించడమే కాకుండా సభను జయప్రదం చేసేందుకు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటన్న జిలాని తదితరులతో పాటుగా పలువురు కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

**పెబ్బేరు అక్టోబర్ 15 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం గుమ్మడం తండాకు చెందిన పంచాయతీ సెక్రటరీ విధులు నిర్వహిస్తున్న రాచూరి రాజు పై సోమవారం రోజు అదే గ్రామానికి చెందిన ఎం రవీందర్ ఇతని ఇంటి ముందల లైట్ పోయింది. రిపేర్ చేపియాలని లేకుంటే లైట్లు మొత్తం పగలగొట్టి ఆన్ఆఫ్ బాక్సు కూడా పగలగొడతానని నానా బూతులు తిట్టి విధులకు ఆటంకం కలిగించినందుకు పెబ్బేర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సెక్రటరీనే కాకుండా పంచాయతీ సిబ్బంది పాండు, మాజీ సర్పంచ్ గంగదాసు పై నానా బూతులు తిట్టినట్టు రంగదాసు మీద చేయి చేసుకున్న కేసు నమోదు చేశామని పెబ్బేర్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ప్రజల కోసం ఎల్లప్పుడు సేవ చేస్తాను

### ప్రేమ్ టైలర్ నానమోని మన్నెం


ప్రేమ్ టైలర్ నానమోని మన్నెంని సన్మానం చేస్తున్న డాక్టర్ రంగారావు

**వనపర్తి టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :** గాంధీ జయంతి ని పురస్కరించుకొని రక్తదానం చేసిన 32 మంది దాతలకు ప్రేమ్ టైలర్ వారి నానమోని మన్నెం హెల్మెట్ బహుకరణ అందజేసి ఆకర్షనీయంగా నిలిచి నందున, మంగళవారం నాడు వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు సార్ శాలువతో సత్కరించి అభినందించారు. అనంతరం నానమోని మన్నెం సూపరింటెండెంట్ కి తన కూతురు కావేరి చిత్రీకరించిన మహాత్ముని ఫోటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ శివ ప్రసాద్ ,నర్సింగ్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌరీ దేవీ, బ్లడ్ ,బ్యాంక్ పిఆర్ఓ వాకిటి రమేష్ తదిఇతరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందించిన ఎమ్మెల్యే


బాధిత కుటుంబానికి పరిహారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణం 10వ వార్డు నాగవరం చెందిన మంగలి కృష్ణయ్య గతంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. ఇందుకు సంబంధించి విద్యుత్ శాఖ నుంచి రావలసిన 5 లక్షల పరిహారాన్ని మంజూరు చేయించడంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కుటుంబానికి రూ.5లక్షల పరిహారాన్ని మంజూరు చేయించారు. ఈ క్రమంలో మంగళవారం రూ.5 లక్షల విలువగల చెక్కును స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ సమక్షంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, వార్డ్ కౌన్సిలర్ జయసుధ, మధుసూదన్ గౌడ్ ,సింగిల్ విండో డైరెక్టర్ నాగేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉమేష్ ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి


అబ్దుల్ కలాం జయంతి జరుపుకుంటున్న నాయకులు

**కొత్తకోట అక్టోబర్ 15 ప్రభాతవార్త:** నవ తరానికి ప్రేరణ అబ్దుల్ కలాం అని సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ నేటి తరత రానికి స్ఫూర్తిగా నిలిచిన మాజీ రాష్ట్రపతి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రముఖ శాస్త్రవేత్త స్వర్గీయులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట పట్టణంలో శాఖ గ్రంధాలయంలో వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠకులు ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పేద ముస్లిం కుటుంబంలో 1931, అక్టోబర్ 15న జన్మించి జూలై 27, 2015 న ఆయన షిల్లాంగ్ లో విద్యార్థుల గురించి ఉపన్యాసం ఇస్తుండగా హఠాత్తుగా కుప్పకూలి పోయి మరణించారని అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు అణ్వాయుధ పరీక్షలలో భారతదేశాన్ని అను శక్తిగా పటిష్టం చేసి, దేశానికి తొలి మిస్సైల్ ను అందించిన ఘనత ఆయనదే, అందుకే, కలామ్ ను జాతీయ హీరోగా నిలబెట్టి ఆయనకు పద్మ భూషణ్,పద్మ విభూషణ్, భారతరత్న వరించాయని పేర్కొన్నారు. 11వ రాష్ట్రపతి పదవి కాలం ముగియగానే ఆయన పదవి విడిచిపెట్టిన తర్వాత కలాం భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి సైన్స్,టెక్నాలజీని అభివృద్ధి చేసి తుది శ్వాస వరకు భారతమాత సేవలో ధరించి యువత భవిత కోసం భారత యువతను తట్టి లేపి తపించిన మహా తపస్వి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎండి తాజుద్దీన్,సంద వెంకటేష్, ఆశన్న ముదిరాజ్, బాల్‌రెడ్డి, రసూల్, వెంకటేష్, నరేష్, మస్తాన్, చంద్రబాబు, హనుమంత్ రెడ్డి, జెకె రాజ్, వెంకటేష్, సర్దార్,రాజు, ఎం కృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ పాఠశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులలు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

**వనపర్తి టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :** భారతరత్న ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి ఐజయ్యా కాలనీ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులు, టీచర్లతో కలిపి ఘనంగా నివాళులు అర్పించిన అచలపక్ష ఐక్యవేదిక భారతరత్న మాజీ రాష్ట్ర పతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన పుట్టిన రోజున అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. అందుకోసం 30వ వార్డు ఐజయ్యా నగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులతో కలిపి ఘనంగా నివాళులు అర్పించి వారి పటానికి పూలు వేసి కలాం జీవిత చరిత్రను చిన్నారులకు అంకితం చేసిన విధానాన్ని చిన్నారులకు చెప్పడం జరిగింది. ఆ తరువాత చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసిన ఐక్యవేదిక అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్,టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, నాయకులు బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, రమేష్ పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

**●గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ●బాపుబాటలో సత్యశోధన పాదయాత్రకు సంఘీభావ తెలిపిన ఎమ్మెల్యే**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే, కృష్ణ మోహన్ రెడ్డి, పాల్గొన్న విద్యార్థులు

**గద్వాల అక్టోబర్15 ప్రభాతవార్త:** నేటి బాలలే భావి భారత పౌరులని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు బాపు బాటలో సత్యశోధన పాదయాత్రలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్ చేపట్టిన యాత్రకు ఎమ్మెల్యే మద్దతు ఇచ్చారు. అలంపూర్ నుండి అచ్చంపేట ఉమామహేశ్వరం వరకు వంద రోజులు, వెయ్యి కిలోమీటర్లు బాపు బాటలో సత్యశోధన పాదయాత్రలో భాగంగా ఈ నెల 15వ తేది గద్వాల్ జిల్లా కేంద్రం చేరుకుంది. గద్వాల్ జిల్లా కేంద్రంలో పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన పాదయాత్ర ర్యాలీలో ముఖ్య అతిథిగా గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. వివిధ పాఠశాలల్లోని విద్యార్థులు గాంధీ వేషధారణలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఉమ్మడి రాష్ట్రం అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో విద్యార్థులు చెడు మార్గాల బారిన పడి చెడిపోతున్నారు. విద్యార్థులలో వారి తల్లిదండ్రులలో, ప్రజలలో చైతన్యము తీసుకొచ్చే విధంగా ఈ వ్యసనాలకు బలి కాకుండా మంచి నడవడిక చదువు, జ్ఞానం, వంటి వాటిపై దృష్టి సాధించి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా కృషి చేయాలన్నారు. నేటి బాలలు రేపటి పౌరులుగా ఎదగాలనే, లక్ష్యంతో ఈ యాత్రను నేను 1000 కి మీటర్ల వరకు చేయాలని సంకల్పించడం జరిగింది. గద్వాల్‌లో జోగులాంబ అమ్మ వారి ఆశీస్సులతో ప్రారంభించడం జరిగింది. గద్వాల ఎమ్మెల్యే సహకారంతో ఇవాళ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా వ్యవసాయ రంగంలో కూడా చేనేత రంగంలో కూడా చేనేత రంగంలో కూడా ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులను వాడాలి. విదేశీ వస్తువులకు స్వస్తి చెప్పాలని ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ఈ యాత్రలో ప్రతి ఒక్క విషయంపై ప్రజలకు స్పష్టంగా తెలిపి గాంధీజీ కలలో కన్నా గ్రామ స్వరాజ్యం సాధించే విధంగా గాంధీజీ చెప్పిన విషయాలను ప్రజల్లోకి చెప్పే విధంగా నా వంతు కృషి చేస్తు గాంధీ ఫ్యామిలీ వారి సహయ సహకారంతో భవిష్యత్తులో మరింత విధంగా ప్రజలకు చైతన్య చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మనం క్రిమిసంహారక మందులు వాడిన ఆహార పంటలు తింటూ అందరూ రోగాలు తెచ్చుకుని కార్పోరేట్ హస్పిటల్‌కు లక్షల లక్షలు బిల్లులు చెల్లిస్తున్నాం. ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు కల్తీ ఆహారం తీసుకుంటూ జీవిస్తున్నాం. మహాత్మా గాంధీ సూచించిన సుస్థిరాభివృద్ధి ద్వారా పంటలు పండించుకోవడం, నాణ్యమైన జీవనం కొనసాగించడం,ప్రకృతి వ్యవసాయం చేయడం, ఆయుర్వేదం మందులను వాడడం మొదలైనవి గాంధీ చెప్పిన సిద్ధాంతాలను పాటించడం ద్వారా సమాజంలో సమితుల్యం ఏర్పడి మంచి జీవనం ప్రతి ఒక్కరు పాటిస్తారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపు బాటలో సత్య శోధన పాదయాత్ర ను అల్లంపూర్ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో గాంధీ జయంతి నాడు నుండి ప్రారంభించి నేడు గద్వాల ప్రాంతానికి విచ్చేసిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ విజయకుమార్ ప్రత్యేకమైన అభినందనలు.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో భాగస్వాములు కావడం చాలా సంతోషంగా ఉన్నది. కొంతమంది నేడు నాయకులు ప్రోత్సహిస్తున్నారు ఇది చాలా బాధకరమైన విషయం స్వాతంత్ర సమర యోధుడు ఉద్యమంలో గాంధీజీ ముందు ఉండి ఉద్యమాన్ని నడిపించి మనకు స్వాతంత్ర వచ్చే విధంగా కృషి చేయడం జరిగింది. 70 సంవత్సరాలు స్వాతంత్ర భారతదేశంలో సమాజంలో యువత తప్పుడు దారి వెళుతున్నారు. కొంతమేరకైనా యువతలో ఈ పాదయాత్ర ద్వారా మార్పు చెందుతుంది ఈ పాదయాత్ర కు ఫలితం లభిస్తుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గద్దం కృష్ణారెడ్డి, జి. వేణుగోపాల, మాజీ ఎంపీపీ విజయ్, కౌన్సిలర్ మురళి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు కురుమన్న, ధర్మ నాయుడు, చంద్రశేఖర్, రామాంజనేయులు లక్ష్మన్న దౌలన్న అన్వర్, మోబిన్, మోహన్ యాదవ్, తిమ్మప్ప, జిల్లా ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాబు నాయుడు, జిల్లా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు రాజు సాగర్, ప్రధాన కార్యదర్శి హనిమి రెడ్డి, ఎన్‌టిఎస్ఎఫ్ అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, మోటివేషనల్ స్పీకర్ ఈశ్వర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాడులకు పాల్పడ్డ వారిని తక్షణమే అరెస్టు చేయాలి


దుండగులను శిక్షించాలంటూ ఆత్మకూరు ఎస్సై నరేంద్ర ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**ఆత్మకూరు అక్టోబర్15 ప్రభాతవార్త:** హైదరాబాదులోని నడిబొడ్డున హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడ్డ దుండగులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రోజు వనపర్తి జిల్లా శాఖ హిందూ వాహిని ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో దుండగుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మికాంత్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న నేపథ్యంలో భారత దేశంలో మతం ముసుగులో మతోన్మాదులు హిందూ మనోభావాలను దెబ్బ తిసే విధంగా హిందూ దేవాలయాలపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా హిందూ దేవాలయాలపై పథకం ప్రకారం దాడులు కొనసాగిస్తున్నప్పటికి హిందువులు క్షమాగుణం కలిగి సహకారంతో ఉన్నారని హిందువులు కన్నెర్ర చేస్తే మతం రంగు పులుముకున్న వారు ఎక్కడుంటారో అర్థం చేసుకోవాలని ఆయన పలికారు. అనంతరం హిందూ దేవాలయాలపై దాడులు చేసిన వారిని గుర్తించి తక్షణమే అరెస్టు చేసి చిక్కించాలంటూ ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా హిందూ వాహిని ప్రచార ప్రముఖ అశోక్‌నందు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్‌గౌడ్,స్థానిక నాయకులు అశోక్, భూపాల్, ఎల్లన్న, తంబలి, విజయ్,కుమ్మరి మాసన్న,అబ్దుల్,సమ్మర్,ఆంజనేయులు ,తదితరులతో పాటుగా పలువురు బిజెపి నాయకులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

## భూత్పూర్ మండలంలో విస్తృతంగా ఎఫ్ఎండి పశువైద్య చికిత్సాశిబిరాలు

**- అక్టోబర్ 15 నుంచి నవంబర్ 14 వరకు శిబిరాలు**


అన్నాసాగర్‌లో నిర్వహించిన పశువైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న జేవీఓ,వీఏలు శ్రీనివాసులు, శోభారాణి

**భూత్పూర్,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** పశువుల్లో సోకే గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలను భూత్పూర్ మండలంలో మంగళవారం (15-10-2024) నుంచి వచ్చే నెల 14వరకు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో డాక్టర్లతో కూడిన మొత్తం నాల్గు టీంలు శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.పశువుల్లో తరచుగా కాళ్లు,నోరు,ఇతర శరీర భాగాలకు గాలికుంటు వ్యాధి సోకడం వల్ల పశువులు నిస్తేజంగా ఉంటూ మేతమేయవని,పాలిచ్చే పశువులు పాలు తమ పిల్లలకు సైతం ఇవ్వవని ఆయన పేర్కొన్నారు.శిబిరంలో భాగంగా తొలిరోజైన మంగళవారం అన్నా సాగర్, తాటిపర్తి,కొత్తమొల్గరలలో శిబిరాలు నిర్వహించినట్లు డాక్టర్ మధు సూధన్ తెలిపారు.ఇందులో 60ఆవులు,273గేదెలకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు.ఒక్కో గ్రామ పంచాయతీ పరిధిలో పశువుల సంఖ్యను బట్టి నాలుగు నుంచి వారం రోజుల పాటు శిబిరాలుంటాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.15నుంచి 19 వరకు భూత్పూర్,తాటిపర్తి,మద్దిగట్లలలోను,21నుంచి 26వరకు అమిస్తాపూర్, కొత్తమొల్గర, అన్నాసాగర్, కొత్తూరులోను, 23నుంచి 26 వరకు రావులపల్లిలోను,28నుంచి వచ్చే నెల 6వరకు పాత మొల్గరలోను,వచ్చేనెల 2వరకు తాటికొండ, నర్సింగాపూర్‌లోను, వచ్చే నెల 7నుంచి 14వరకు గోప్లాపూర్,నక్కలబండతండా, శేరుపల్లి(బి), వసురాంతండాలలో,వచ్చే నెల వచ్చే నెల ఒకటవ తేది నుంచి 4వరకు కప్పెటలో,4నుంచి 8వరకు హస్నాపూర్‌లో,వచ్చే నెల 4నుంచి 6వరకు భగవాన్‌తండా,వచ్చే నెల 5నుంచి 9వరకు వెల్కిచర్లలోను,వచ్చే నెల7నుంచి 9వరకు పెద్దతండా,వచ్చే నెల 11,12తేదీలలో లంబడికుంట తండాలలో,వచ్చే నెల13,14తేదీలలో మీట్యతండా,వచ్చే నెల 9నుంచి 14వరకు శేరుపల్లి(హెచ్), భగవాన్ తండా, పెద్దతండా,లంబడికుంటతండా,వచ్చే నెల 10నుంచి 13 వరకు కరివెనలోను పశువైద్య శిబిరాలుంటాయని పేర్కొన్నారు. చివరి రోజైన వచ్చే నెల 14న భట్టుపల్లిలో పశువైద్య శిబిరాలుంటాయని,మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పశువులకు టీకాలు వేయించాలని డాక్టర్ మధుసూధన్ కోరారు.

## మాలల ఆత్మగౌరవ సభకు తరలిరండి


మాలల ఆత్మగౌరవ సభ పోస్టరు ఆవిష్కరిస్తున్న మాల మహానాడు నాయకులు

**వీపనగండ్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త:** మాలల ఆత్మగౌరవ సభకు తరలిరావాలని వీపనగండ్ల మాల ఐక్యవేదిక కోరింది నాగర్‌కర్నూల్ లో జరుగు ఈ సభ వాల్‌పోస్టర్‌ను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆవిష్కరించినట్లు మొలకలపల్లి తెలిపారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 తారీఖున నాగర్ కర్నూల్ లో జరుగుతున్న మాలల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లాఅధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఎస్సీ వర్గీకరణ రివ్యూ పిటిషన్లను కొట్టివేయడాని సుప్రీం కోర్ట్ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రాథమిక హక్కులను కాలా రాసేలా ఉందన్నారు. ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఏడుగురు ఏడుగురు సభ్యుల దుర్మాసనం 6:1 గా ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ, రివ్యూ పిటిషన్ దాఖలు చేయడాన్ని సుప్రీకోర్టు అనుమతించి ఉంటే, కోర్టుల పట్ల సామాన్య ప్రజలకు నమ్మకం,గౌరవం పెరిగి ఉండేదన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో సుప్రీం కోర్ట్ తీర్పు శిలాశాసనం కాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంటరీ వ్యవస్థ సుప్రీమ్ అన్నారు. మనువాద ప్రభుత్వాలు దళితులు ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అనంతరం మాలల ఆత్మగౌరవం సభ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్జ సహదేవుడు, మాల ఉద్యోగ సంఘం నాయకులు జెట్టి వెంకటస్వామి, సంపత్ రావుపల్లి మాజీ సర్పంచ్ మోజర్ల రామేశ్వరరావు ,సంగినేనిపల్లి మాజీ సర్పంచ్ వీరయ్య ,సంపత్రావుపల్లి మాల మహానాడు గ్రామ అధ్యక్షులు మోజర్ల నాగముని ,మండల కేంద్రానికి చెందిన జెట్టి చిన్న కురుమయ్య ,ఏ చెన్నయ్య ,జెట్టి కేశవులు,ఈ కార్యక్రమంలో సంపత్‌రావుపల్లి సంగినేనిపల్లి గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.అనంతరం వీపనగండ్ల ఎస్సై రాణిని సన్మానించారు.

## నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోంది

### జిల్లా సభ్యత్వ ఇంఛార్జ్ నరేంద్రరావు


సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**ఖిల్లాఘణపురం అక్టోబర్ 15 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో రైతులు మహిళలు యువకులు స్వచ్ఛందంగా బిజెపి పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని వనపర్తి జిల్లా సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ నరేందర్‌రావు అన్నారు. మంగళవారం ఘణపురం మండల కేంద్రంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందని ప్రపంచదేశాలలోనే భారతదేశాన్ని మూడో ఆర్థిక అతిపెద్ద దేశంగా నిలపడానికి కృషి చేశారని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అనేక రకాలైన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలియజేశారు.రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలు గెలవడం ఖాయమని ప్రజల కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని కులాల మధ్యన చిచ్చులు పెడుతున్నారని ప్రజలు గ్రహిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవతుందని ప్రజలు తప్పకుండా బిజెపికి అధికారం కట్టబెడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గిరి వెంకటేశ్వర్‌రెడ్డి, రాకాసి అరవింద్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సత్యం, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

**గద్వాల్ ప్రతినిధి అక్టోబర్ 15 ప్రభాతవార్త:** గ్రామపంచాయితీ స్థాయిలో పెండింగ్ ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాల్ నందు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. మండలాల వారీగా పెండింగులో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రతి రోజు కనీసం 25 దరఖాస్తులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని,వారం రోజుల్లో 250 దరఖాస్తులు పరిశీలన సమయంలో ప్రభుత్వ భూమి, కోర్టు కేసులు, ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉందా అనే అంశాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. వారానికి మూడు రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరిగి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మండల స్థాయిలో ఎంపిఓలు, గ్రామస్థాయిలో కార్యదర్శులు, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లుగా టీంములుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తు సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయితీ అధికారి శ్యాంసుందర్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శ్రీనివాసరావు, ఎంపిఓ లు, ఇరిగేషన్ ఏఈలు, ఆర్ఐలు, తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**గద్వాల అక్టోబర్15 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రం లోని గంజి పేటలో మంగళవారం జరిగిన రమేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో కాంగ్రెస్ నాయకులు , ఓబీసీ జిల్లా చైర్మన్ పెద్దొడ్డి ఎంసీ నల్లారెడ్డితో పాటు కౌన్సిలర్ బిశంకర్, కాంగ్రెస్ నాయకులు బి. తిమ్మన్నలు పాల్గొని ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని ఎంసీ నల్లారెడ్డి అన్నారు. దసరా పండగ సందర్భంగా గద్వాల్ పట్టణంలోని గంజిపేట వీధి లో ఏర్పాటు చేసిన రమేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ నాలుగోవ రోజు నల్లారెడ్డి పాల్గొని, టాస్ వేసి మ్యాచ్‌నూ ప్రారంభించారు. ఇరు జట్ల కెప్టెన్ లను పరిచయం చేసుకుంట్టు అల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం మేనేజ్మెంట్ సభ్యులు వారికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కృష్ణ, పరుశురాం, శ్రీను, వెంకీ, మధు, రవి మేనేజ్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తాలుక ఇంఛార్జ్ కెఐ ఆహ్వానం

**గద్వాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ఈ నెల 17వ తేదీ జరిగే వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనమంతు నాయుడు కు బి మంగళవారం ఆహ్వానం గద్వాల వాల్మీకి సంగం నాయకులు ఆంజినేయులు వాల్మీకి చిత్రపటాన్ని బహుకరించి ఆహ్వానించారు. ఈ నెల 17 వ తేదీన వాల్మీకి జయంతి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవన్ లో జరిగే వేడుకలకు తాలూకా వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు కు వాల్మీకి చిత్రపటాన్ని బహుకరించి, వేడుకలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తాలూక వాల్మీకి సేవ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, తాలూక ఉప అధ్యక్షులు శేషాద్రి నాయుడు, తిమ్మప్ప, తాలూక కార్యదర్శి శంకర్,రాజునాయుడు,తాలూక వాల్మీకి నాయకులు శేఖర్ నాయుడు, పచర్లశ్రీను, ఎస్ రాము నాయుడు, సురేష్, వీరేష్, కొళాయి భాస్కర్, తిరుమలేష్ నాయుడు,రవి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**పెబ్బేర్ అక్టోబర్ 15 ప్రభాతవార్త:** పెబ్బేర్ సంత స్థలం విషయంలో పూజారులకు, ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యే పై హై కోర్ట్ విలువరించిన కాపీని ఆధారం చేసుకొని, అందులో వున్న విషయాన్ని వక్రీకరించి ఇట్టి సంత స్థలం పూజారులకే దక్కే విధంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, అధికారులు లిఖిత పూర్వకంగా హై కోర్టు కు రాసి ఇచ్చారని ఎలాంటి ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం తగదని, తప్పుడు పనులు చేసి తప్పుడు ప్రచారాలు చేయడం తగదని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని పెబ్బేర్ మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెబ్బేర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డికి ఫిర్యాదు చేసారు.

# కలాం చిరస్మరణీయుడు

## అబ్దుల్ కలాం విగ్రహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 15 ప్రభాతవార్త :** భారతరత్న ఎపిజె అబ్దుల్ కలాం చిరస్మరణీయుడు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భారతరత్న ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ చౌరస్తా వద్ద ఉన్న కలాం విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షిపణి శాస్త్రవేత్తగా, రక్షణ రంగంలో భారతదేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చి, భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరుగాంచి, భారత 11వ రాష్ట్రపతిగా కొనసాగి, దేశానికి వన్నెతెచ్చిన మహనీయుడు కలాం అని, యువతకు వారి జీవితమే ఆదర్శమని, వారిని గుర్తు చేసుకోవడం నిజంగా సంతోషంగా ఉందని, ఆయన భారతదేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, కౌన్సిలర్ ఖాజాపాషా, మోసిన్, రబియా అంజద్, బుద్దారం సుధాకర్‌రెడ్డి, అర్షద్ పాల్గొన్నారు.



కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

# అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శమవ్వాలి

■ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :** భారత మాజీ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త అందరికీ ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి పేర్కొన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆయన అబ్దుల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరుగాంచిన గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిరాండబరుడు నిగర్వి బాలల మనస్తత్వం కలిగిన భారతీయ శాస్త్రవేత్త ప్రపంచ గుర్తింపు పొందిన గొప్ప నాయకుడు అబ్దుల్ కలాంని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ ,మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# అనారోగ్య బాధితులకు అండగా ఉంటాం

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**కొత్తకోట అక్టోబర్ 15 ప్రభాతవార్త :** అనారోగ్యానికి గురైన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన జె.ప్రభాకర్ నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ సంబంధిత వైద్యం కోసం,సీఎం సహాయ నిధి ద్వారా 2,50,000 రూపాయల ఎల్‌ఓసిని, దేవరకద్ర ఎమ్మెల్యే స్వయంగా వారి నివాసానికి వెళ్లి ప్రభాకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికీ ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో చాలా మందికి ఎల్‌ఓసి ద్వారా అన్ని రకాల ఆపరేషన్ చేయించామని చెప్పారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సాయం చేయడడానికి ఎప్పుడు ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్‌పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శి బోయేజ్, కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్, శ్యాం, సుభాష్, భాస్కర్ పాల్గొన్నారు.



బాధితునికి ఎల్‌ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే

# శ్రీజములమ్మ శతకం పుస్తకాన్ని ఆవిష్కరణ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

**గద్వాల అక్టోబర్ 15 ప్రభాతవార్త:** శ్రీ జములమ్మ శతకం పుస్తకాన్ని ఆవిష్కరణ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ మంగళవారం తమ ఛాంబర్ నందు విద్వద్గద్వాల సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో శ్రీ వారణాసి నాగేశ్వరరాచారి రచించిన శ్రీ జములమ్మ శతకంను ఆవిష్కరించారు. అనంతరం నాగేశ్వర చారి శాలువా బోకేతో అభినందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ జములమ్మ శతకంపై తెలుగు భాష యొక్కపట్ల ఆకర్షణను పెంచడానికిఇలాంటిరచనల కీలకంగా ఉంటాయనితెలిపారు. యువత, విద్యార్థులు ఇలాంటి శతకాలను చదవడం ద్వారాభాషపై ఉన్న జ్ఞానాన్ని,ఆధ్యాత్మిక చింతననుమరింతగా పెంపొందించుకోగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు బోరవెల్లి పవన్‌కుమార్, హరి నాగభూషణం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రామన్ గౌడ్, భీమ్ సీన్ రావు, కవులు, అధ్యాపకులు ఉన్నారు.



# అక్షరాస్యత, మూడనమ్మకాలు, బాల్య వివాహాలపై గ్రామాలలో ప్రజలకు అవగాహన

**ఇటిక్యాల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** అక్షరాస్యత,మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, సీజనల్ వ్యాధులు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని బి.వెంగన్నపల్లిలో జిల్లా సాంస్కృతిక కళాకారుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిరారు. ఈ సందర్భంగా కళాకారులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మత్తు పదార్థాల వలన జరిగే నష్టాలు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అలాగే ప్రభుత్వం ద్వారా అందజేసే సంక్షేమ పథకాల అమలుపై ఆటపాటల ద్వారా సాంస్కృతిక కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఉండవల్లి మండలం బైరాపురం గ్రామంలో బాల్య వివాహాలు,మూఢనమ్మకాలు, అక్షరాస్యత,సైబర్ నేరాలు, సీజనల్ వ్యాధులపై ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు ప్రసాద్ రమాదేవి, హజరత్, స్వామి, రాహుల్, కేశవులు, భూపతినాయుడు, కృష్ణ, కవిత పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక కళాకారులు

# చికిత్స పొందుతున్న జగన్మోహన్‌కు ఆర్థిక సాయం అందజేత

**కోయిల్‌కొండ, అక్టోబరు 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన జగన్మోహన్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని అరబిందో ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని గ్రామస్తులు మాజీ ఎంపిటిసి దాయపల్లి రాజిరెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి హైదరాబాద్‌కు చేరుకునిఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగన్మోహన్‌ను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడని ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆయనను ఆదుకోవడానికి ఆయన స్నేహితులు, దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మెడిసిన్ ప్లేట్‌లెట్ రక్త కణాలను బయటి నుంచి తేవడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన జగన్మోహన్‌ను వారి ఆర్థిక పరిస్థితిని చూసి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



జగన్మోహన్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి

# తహసీల్దార్‌కు ఘన సన్మానం

**దేవరకద్ర, అక్టోబరు 15 ప్రభాతవార్త:** దేవరకద్ర తహసిల్దార్ కృష్ణయ్యను మంగళవారం లాల్‌కోట కెంగూరి అంజన్న యాదవ్ సన్మానించారు. దేవరకద్ర తహసిల్దార్‌గా కృష్ణయ్య ఇటీవల బాధ్యతలు చేపట్టారు. దీంతో నూతనంగా మండ లానికి వచ్చిన తహసిల్దార్ కృష్ణయ్యను ఆయన సన్మానించారు. శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు కోట్ల భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# నిత్యవసర ధరలు తగ్గించాలి

## జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం : సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

**కొత్తకోట అక్టోబర్ 15 ప్రభాతవార్త:** నిత్యవసర ధరలు తగ్గించి సామాన్య ప్రజలపై అధిక భారం పడకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. మంగళవారం సిపిఎం మదనాపురం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ,పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని, పెరిగిన నిత్యవసర ధరలు వెంటనే తగ్గించాలని, పెట్రోల్ డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై అధికంగా టాక్సీలు పెంచడంతో నిత్యవసర వస్తువులు ధరలు అమాంతంగా పెరిగాయన్నారు. నరేంద్ర మోడీ దేశం కోసం ధర్మం కోసం అంటూ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకుంటున్నారని, నేషనల్ మోనిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేశారని అన్నారు. 2024 ఏప్రిల్ నుండి అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర బ్యారెల్ కి 89.40 డాలర్ల నుండి 73.59 డాలర్లకు పడిపోయిందని, దాదాపు 18 శాతం మేర తగ్గిందన్నారు. అయినా మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు చమురు ఉత్పత్తి కంపెనీలు దేశంలో రిటైల్లో పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించలేదన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు అధిక ద్రవ్యోల్బణానికి దోహదపతాయన్నారు. కూరగాయాలు, ఆహార ధాన్యాలు, ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం అవుతాయన్నారు. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర క్యాబినేట్ ఇటీవల ఆమోదించిన ఒకే దేశం ఒకే ఎన్నిక భావనను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అన్నారు.పార్లమెంటు, శాసనసభ,స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి తీసుకునే చర్యలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు,సమైక్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయన్నారు. రాష్ట్రాల శాసనసభకు ఐదేళ్ల కాలపరిమితి కల్పిస్తున్న రాజ్యాంగాన్ని ఇది ఉల్లంఘిస్తుంది అన్నారు.రాష్ట్రాల హక్కులను నులిపేసే జమిలీ ఎన్నికలను తిరస్కరించాలని ఉన్నారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని నవంబర్ 15 వరకు సభలు, సమావేశాలు, సదస్సుల ద్వారా ప్రజానీకానికి వివరిస్తూ, ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకట్రాములు, విష్ణు, మనివర్ధన్, ప్రసాద్, చెన్నయ్య, మొగలి ,సత్యనారాయణ, లక్ష్మన్న, మన్యం, లక్ష్మి, హారిక,చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి

# విధుల పట్ల సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలి

■ డిప్యూటీ డిఎంహెచ్‌ఓ తారసింగ్

**ఉప్పునుంతల, అక్టోబరు 15 ప్రభాతవార్త :** విధుల పట్ల వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని అచ్చంపేట డివిజన్ వైద్యాధికారి డా. తారాసింగ్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డా. స్వరాజ్య లక్ష్మి ఆదేశాల మేరకు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి, సమయపాలన పాటించి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ఆరోగ్య కేంద్రం, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. స్థానిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ వారికి పలు సూచనలు,సలహాలు అందించాలని, వ్యాధులు ప్రబలినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల వారికి అవగాహన కల్పించాలన్నారు. వ్యాధితో వచ్చిన రోగులకు వైద్య సిబ్బంది వారి పట్ల అసభ్యత పాటించకూడదని సూచించారు. వైద్య సేవలు అందించిన తర్వాత వారికి అందించే మందులను ఏ విధంగా చేసుకోవాలో తెలియజేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. విధుల పట్ల వైద్య సిబ్బంది అలసత్వం వహిస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక వైద్యాధికారిణి డా. స్వప్న,ఎంపిహెచ్‌ఓ మధునాయక్, డిపిఎంఓమధు, సూపర్‌వైజర్ ప్రభావతి,ఎంఎల్‌హెచ్‌పిఎస్ రాజు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డా. తారాసింగ్

# దామరగిద్ద హైస్కూల్లో ఫర్నీచర్ ధ్వంసం

## దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయుల డిమాండ్

**నారాయణపేట టౌన్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** దసరా సెలవుల్లో దామరగిద్ద మండల కేంద్రంలోని హైస్కూల్లో గుర్తు తెలియని వ్యక్తులు కిటికీలను ధ్వంసం చేసి గదుల్లో చొరబడి ఫ్యాన్ల రెక్కలను వంకర టింకరులుగా వేశారు. దాంతో పాటు రికార్డు గదుల్లోని చిందర వందర చేశారు. పాఠశాల విద్యార్థులకు తాగునీటి దాహాన్ని తీర్చేందుకు ఓ దాత ముందుకు వచ్చి బోరు వేయించి పంపును దించారు. కొన్నిరోజుల పాటు బోరును సద్వినియోగం చేసుకున్నారు. ఉన్నట్లుండి ఇప్పటి మాదిరిగానే గుర్తు తెలియని వ్యక్తులు మోటారు పైపును తీసుకెళ్లారు. అప్పట్లో ఉపాధ్యాయులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నేటికి ఎలాంటి స్పందన కానరాలేదు. తాజాగా జరిగిన సంఘటన పోలీసులకు సవాల్‌గా మారింది. గ్రామంలో రోజు రోజుకు ఇలాంటి సంఘటనలు జరుగుతుండడంతో ఎవరి భయం లేని కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.



పాఠశాలలో ఫర్నీచర్‌ను ధ్వంసం చేసిన దృశ్యం

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన్‌లో వర్షకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకొని రావాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చేసమయంలో ఆధార్, బ్యాంక్ ఖాతాకు అనుసంధానం ఉన్న ఫోన్‌ను వెంట తెచ్చుకోవాలన్నారు. రైతుల అవసర నిమిత్తం లాకర్ సదుపాయాన్ని కూడా ప్రారంభించామని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యాం,డైరెక్టర్లు రాముసాయక్, దేశం పుల్లారెడ్డి, శ్రీనివాస్ రావు, కృష్ణగౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, ఫరీద్, పట్టణ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ఏట సురేష్, సీఈఓ వెంకట్‌రెడ్డి, సంఘ కార్యలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భూమి పేరు మార్పుపై తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న మాధవి

**వెల్దండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెర్కూర్ గ్రామ శివారు సర్వే నెం.76ఈ-ఆ/2 లో 3 గుంటల భూమి, సర్వే నెం. 82/ఆ/2/ఆలో 18 గుంటల భూమి హైదరాబాద్‌కు చెందిన మాచుపల్లి మాధవి పేరిట కలదు. ప్రస్తుతం ధరణి పోర్టల్‌లో మాధవి పేరుకు బదులుగా ఇతరుల పేరిట మొత్తం 21 గుంటల భూమి చూపిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని గ్రహించిన మాధవి మంగళవారం వెల్దండ మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు.

# నూతన స్కార్పియో వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఇటిక్యాల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ పంచాయతీకి చెందిన పల్లెరాజు నూతన మహేంద్ర స్కార్పియో వాహనాన్ని కొనుగోలు చేయగా మంగళవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుఆ వాహనాన్ని ప్రారంభించి వాహనంలో ప్రయాణించి పల్లె రాజును అభినందించారు. కార్యక్రమంలో హరినాథ్‌రెడ్డి,పల్లెరాజు, పరిపూర్ణాచారి,వేణుచారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్, రాచూర్, కొత్త గ్రామాల్లో జిల్లా పశువైద్యాధికారి జీ.వి.రమేష్, వైద్యాధికారి శ్రీనాథ్‌ల ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి జీ.వి.రమేష్ మాట్లాడుతూ సంబంధిత పశుపోషక రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని, ఇట్టి టీకాల వల్ల పశువులలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బుధవారం అజిలాపూర్, తిమ్మినోనిపల్లి, బుడ్డోనిపల్లి గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నారని మండల పశువైద్యాధికారి శ్రీనాథ్ పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నరేష్‌రెడ్డి, వెంకన్న, రియాజ్, నర్సింహ్మ, శ్రీను, తిరుపతయ్య, మొగులయ్య, బాలు, సాయిబాబా తదితరులు ఉన్నారు.

# బిసి కుల గణన నిస్పక్షపాతంగా జరగాలి

**మక్తల్, అక్టోబరు 15 ప్రభాతవార్త :** త్వరలో జరిగే బిసి కులగణనను నిస్పక్షపాతంగా నిర్వహించాలని బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులుగౌడ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిసి కమిషన్ కార్యాలయంలో బిసి కమిషన్ చైర్మన్ పోగుశెట్టి నిరంజన్‌ని బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కలిసి పలు సమస్యలను చర్చించారు. బిసి కులగణనకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించి, వాటి ప్రయోజనాలు త్వరగా అందేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జి. రంగప్ప యాదవ్, కురుమ జనార్ధన్, కుమ్మరి రాజు, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# ఎంఈఓను సన్మానించిన ఉపాధ్యాయులు



ఎంఈఓను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**ఉప్పునుంతల, అక్టోబరు15 ప్రభాతవార్త:** మండల విద్యాధికారి చంద్రశేఖర్‌ను మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కంసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం చంద్రశేఖర్ ఇటీవల మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించడంతో పిఆర్‌టియు టిఎస్‌కు చెందిన ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం,కాంప్లెక్స్ హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బిచ్యానాయక్,శ్యాంసుందర్‌గౌడ్,మేడుపూర్ మల్లికార్జున్, అజ్మతుల్లా, పిఆర్‌టియు మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిఅమీర్‌భాష, మండలగౌరవ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి గోపి, శ్రీనివాస్, నీలం శ్రీధర్, కె. రాములు నాయక్, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# 20న మక్తల్‌లో స్పీడ్ సైక్లింగ్ పోటీలు

**మక్తల్, అక్టోబరు 15 ప్రభాతవార్త :** ఈనెల 20న మక్తల్ మిని స్టేడియం గ్రౌండ్‌లో నారాయణపేట జిల్లాస్థాయి రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాన్‌సింగ్‌రాజ్ పురోహిత్, బి.గోపాలం తెలిపారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలలో వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొనే బాలురకు 20 కి.మీలు, బాలికలకు 10 కి.మీ. పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 14 ఏళ్లలోపు, 16 ఏళ్లలోపు, 18 ఏళ్లలోపు బాల బాలికలకు 23 ఏళ్లలోపు పురుషులకు వేర్వేరు విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విజేతలను నవంబర్ 4 నుండి 6 వరకు జనగాం జిల్లా కేంద్రంలో జరిగేరాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలకు పంపుతామని, ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తమ సొంత సైకిల్‌తో,బోనఫైడ్, ఆధార్ కార్డుతో పాల్గొనాలని తెలిపారు. విలేఖరుల సమావేశంలో నిర్వహణ కార్యదర్శులు అమ్రేష్, దామోదర్, రమేష్‌కుమార్ పాల్గొన్నారు. మిగతా వివరాలకు 7702713139 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# వ్యక్తి అదృశ్యం

**భూత్పూర్, అక్టోబర్ 15,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు నర్సింగాపూర్‌కు చెందిన అనుప కృష్ణయ్య(70) గడచిన రెండ్రోజుల నుంచి కనిపించడంలేదని ఆయన కుమారుడు అనుప లక్ష్మినారాయణ పీఎస్‌లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.సదరు ఫిర్యాదుదారుడు తన తండ్రి కృష్ణయ్యను తమ దాయాదులు ఈ నెల 12న తీవ్ర పదజాలంతో దూషించారని దీంతో మనస్థాపం చెంది పీఎస్‌లో ఫిర్యాదు చేసి వస్తానని చెప్పి ఇంటి నుంచి ఈ నెల 13న రాత్రి 9గంటలకు ఇంటి నుంచి బయలు దేరి ఇంతవరకు ఇంటికి తిరిగిరాలేదని ఆయన కుమారుడు లక్ష్మినారాయణ తన ఫిర్యాదులో పేర్కొన్నాడని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.లక్ష్మినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి





అబ్దుల్‌కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** భారత రాష్ట్రపతి, అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అవార్డు అందుకున్న మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో ఎపిజె అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు గొప్ప కలలు కనాలి వాటి సహకారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. భారత రాష్ట్రపతి, స్వర్గీయ అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ఎంతో ముందుకు వెళ్లాలని సూచించారు.కార్యక్రమంలోఆ పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు,



ఉపాధ్యాయులు వెంకటేష్, చందన, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెబ్బేరు అక్టోబర్15 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం నందు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకను పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఐఎం మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ మాట్లాడుతూ దేశానికి సాంకేతిక పునాదులు వేసి ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టిన క్షిపణి పితామహుడు డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం వారి స్ఫూర్తిగా పనిచేయాలని ప్రతిఒక్కరికి పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎంఐఎం జనరల్ సెక్రటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, పార్టీ ఎస్ సి అధ్యక్షుడు జయరాజ్,హాజీ మస్తాన్, రేహన్, మునీర్, ముజ్జు, తకీ ,తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో వాలీబాల్ సెలక్షన్స్ నేడు

**భూత్పూర్, అక్టోబర్ 15,ప్రభాతవార్త:** స్కూల్ గేమ్స్ పెడరేషన్ (ఎస్‌జీఎఫ్)ఆధ్వర్యంలో ఈ నెల 16న(బుధవారం) భూత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూత్పూర్ మండల పాఠశాలలకు చెందిన 14నుంచి 17ఏళ్ల మధ్య వయసున్న విద్యార్థిని విద్యార్థులకు ఉదయం 10గంటలకు వాలీబాల్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు మండల ఎస్‌జీఎఫ్ ఇంచార్జి,ఫిజికల్ డైరెక్టర్స్ రమేష్‌బాబు,గజానంద్‌కుమార్‌లు తెలిపారు. 01-01-2011 తర్వాత పుట్టినవారు 14ఏళ్ల విభాగానికి, 01-01-2008 తర్వాత పుట్టినవారు 17ఏళ్ల విభాగానికి అర్హులని వారు పేర్కొన్నారు. సెలక్షన్స్‌కు వచ్చేవారు బోనాఫైడ్,ఆధార్ జిరాక్స్‌లతో హాజరుకావాలని వారు సూచించారు.ఇతర వివరాలకు 9440160104, 9440765228 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

